ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:09-2-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు పరీక్షా పే చర్చ కార్యక్రమంలో అన్నారు.
2. నక్సలైట్లు తమ ఆయుధాలను విడిచిపెట్టి, జన జీవన స్రవంతిలోకి తిరిగి రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు.
3. ప్రతిపక్షాల గందరగోళం మధ్య లోక్ సభ రేపటికి వాయిదా పడింది.
4. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్‌లలో రేపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------

**DAY PM-PPC**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పరీక్షా పే చర్చా 9వ ఎడిషన్‌లో విద్యార్థులతో సంభాషించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళనను ఎలా అధిగమించాలో ప్రధానమంత్రి విద్యార్థులకు వివరించారు. చిన్న స్థాయి స్టార్టప్ లతో వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచించారు. సృజనాత్మక ఆసక్తిని వేర్వేరుగా చూడవద్దని ప్రధానమంత్రి కోరారు. ఇవి రెండూ ముఖ్యమైనవని ఒత్తిడి వల్ల కలిగే అలసట, మానసిక భారాన్ని తగ్గించడంలో ఇవి సహాయపడతాయని మోదీ తెలిపారు.

**S/B – PM MODI**

ప్రజల బాధ్యతల ప్రాముఖ్యతను తెలియజేస్తూ... చెత్త వేయకపోవడం, రోడ్లపై ఉమ్మివేయకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఆహారాన్ని వృథా చేయకపోవడం వంటి ప్రాథమిక నియమాలను పాటించాలని విద్యార్థులను ప్రధానమంత్రి కోరారు. క్రమశిక్షణతో కూడిన ప్రవర్తనే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 'వోకల్ ఫర్ లోకల్' వంటి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, భారతీయ ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా దేశీయ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని చెప్పారు. పౌరులు తీసుకునే ప్రతి చిన్న అడుగు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు తోడ్పడుతుందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

-----------------------------

**DAY AMIT SHAH-NAXALITES**

నక్సలైట్లు తమ ఆయుధాలను విడిచిపెట్టి, జన జీవన స్రవంతిలోకి తిరిగి రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వారికి పునరావాసం కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈరోజు ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్ జగదల్‌పూర్‌లో జరిగిన బస్తర్ పాండుం ఉత్సవ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ అమిత్ షా... సాయుధ పోరాటం కొనసాగించే నక్సలైట్లను విడిచిపెట్టబోమని హెచ్చరించారు. గిరిజన వర్గాలకు భద్రతను కల్పించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందని చెప్పారు. మావోయిజం ప్రపంచంలో ఎక్కడా ఎవరికీ ప్రయోజనం చేకూర్చలేదని, విధ్వంసాన్ని మాత్రమే వ్యాపింపజేసిందని అన్నారు. బస్తర్ సంస్కృతి, కళలు భారతీయతకు ఒక ఆభరణమని అన్నారు. బస్తర్ పాండుం ఉత్సవం కింద 12 విభాగాలలో జరిగిన పోటీలలో విజేతలకు - అమిత్ షా - అవార్డులను అందజేశారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**S/B – AMIT SHAH**

**NSD**

-----------------------------

**VAISHNAW-FLAGGED OFF**

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు న్యూఢిల్లీ నుండి మిజోరంలోని సైరంగ్, అస్సాంలోని సిల్చార్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలు సేవలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సదంర్భంగా మాట్లాడుతూ వైష్ణవ్... ఈశాన్య ప్రాంతంలో సిల్చార్ చాలా ముఖ్యమైన కేంద్రం అని అన్నారు. సిల్చార్‌ను మిజోరంలోని సైరంగ్‌తో అనుసంధానించడం వలన ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఈశాన్య ప్రాంతంలో రైల్వేల అభివృద్ధికి ప్రభుత్వం 11 వేల కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ కేటాయించిందని, ప్రస్తుతం ఈ ప్రాంతంలో 72 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. గత 11 సంవత్సరాలలో ఈశాన్య రాష్ట్రాలలో 1, 900 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌లు వేశారని అన్నారు.

**NSD**

----------------------------

**PANIIT Summit - 2026**

PANIIT సదస్సు - 2026 ను మార్చి 8వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. ప్రధానమంత్రి ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా, వికసిత్ భారత్ కోసం చేస్తున్న సంస్కరణలకు చేయూత నిచ్చే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు Paniit చైర్మన్ ప్రభాత కుమార్ తెలిపారు. ఈ రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశాభివృద్ధికి ఈ సదస్సు దోహద పడుతుందని అన్నారు. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, సిఆర్‌టి సంస్థలు, గ్లోబల్ ఐఐటి పూర్వ విద్యార్థులను, ఒకచోట చేర్చి సాంకేతికత ఆధారిత వృద్ధి జాతీయ అభివృద్ధి ప్రాధాన్యతలపై ఈ సదస్సులో చర్చలు జరుపుతారని అన్నారు. ఈ సదస్సులో 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి సీనియర్లు, పారిశ్రామికవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, డొమైన్ నిపుణులతో సహా 500 మందికి పాల్గొంటారు.

**DESK**

----------------------------

**EVE. LS - ADJOURN**

లోక్‌సభ  ఉదయం సమావేశమైనప్పుడు  స్పీకర్ ఓం బిర్లా - అండర్-19 ప్రపంచ కప్ 2026 గెలిచినందుకు భారత క్రికెట్ జట్టును అభినందించారు. ఆ తర్వాత ప్రశ్నోత్తరాల సమయాన్ని చేపట్టడానికి ప్రయత్నించారు, కానీ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేయడం ప్రారంభించారు. సభ సజావుగా సాగేందుకు సహకరించాలని బిర్లా వారికి విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనను కొనసాగించడంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

**S/B – OM BIRLA**

మధ్యాహ్నం 12 సభ తిరిగి సమావేశమైనప్పుడు - ప్రిసైడింగ్ అధికారి కేంద్ర బడ్జెట్ -2026-27 పై సాధారణ చర్చను చేపట్టారు. కానీ ప్రతిపక్ష సభ్యులు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తూ తమ నిరసనను కొనసాగించారు. దీంతో చైర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ సమావేశమైనప్పుడు, ప్రిసైడింగ్ ఆఫీసర్ 2026-27 కేంద్ర బడ్జెట్‌పై చర్చను చేపట్టడానికి ప్రయత్నించినప్పటికి ప్రతిపక్షాలు గందరగోళం కొనసాగించడంతో సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

-----------------------------

**LS - WOMEN**

లోక్ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై దాడి చేయడం కోసం వ్యూహ రచన చేశారని వస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ ఎంపీలు తీవ్రంగా ఖండించారు. మహిళా సభ్యులపై వచ్చిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పేర్కొన్నారు. ఈ మేరకు తమపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ మహిళ ఎంపీలు లోక్ సభ స్పీకర్ కు లేఖ రాశారు.

**DESK**

**----------------------**

**IMD-WEATHER**

తూర్పు ఉత్తరప్రదేశ్‌లో రేపటి వరకు దట్టమైన పొగమంచు కురుస్తుందని భారత వాతావరణ శాఖ తెలిపిది. కోస్తా ఆంధ్రప్రదేశ్, బీహార్, అస్సాం మేఘాలయలలో కూడా రేపు దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగుతాయని ఆ శాఖ పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో రాబోయే రెండు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, గిల్గిట్-బాల్టిస్తాన్, ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్‌లలో రేపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------------

**VINTAGE RALLY**

న్యూఢిల్లీలో జరిగిన 59వ 'స్టేట్స్‌మన్ వింటేజ్ అండ్ క్లాసిక్ కార్ ర్యాలీ'లో దక్షిణ మధ్య రైల్వేకు చెందిన 111 ఏళ్ల నాటి పురాతన 'జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్' రెండు ప్రతిష్టాత్మక ట్రోఫీలను కైవసం చేసుకుంది. సికింద్రాబాద్‌లోని లాలాగూడ వర్క్‌షాప్ ఈ పురాతన యంత్రాన్ని అత్యంత జాగ్రత్తగా సంరక్షిస్తోంది. 1914 నాటి ఈ వారసత్వ వాహనాన్ని మొదట నిజాం స్టేట్ రైల్వేలో ఉపయోగించేవారు. ఈ ర్యాలీలో ఈ అగ్నిమాపక యంత్రం 'ఇండియన్ ఆయిల్ హెరిటేజ్ ప్రిజర్వేషన్', 'బ్రిటిష్ హెరిటేజ్ ప్రిజర్వేషన్' ట్రోఫీలను గెలుచుకుంది. రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్ ఈ బృందం అసాధారణ నిర్వహణ తీరును ప్రశంసించారు.

**DESK**

---------------------------

**NEELAM:: KAMINI EPP 09-02-2026**

**EVE. LS - ADJOURN**

The Lok Sabha was adjourned for the day following opposition uproar. When the House assembled at 2 PM after the second adjournment, the

Presiding Officer tried to take up discussion on Union Budget 2026-27 and called Congress MP Shashi Tharoor to speak. However, Mr Tharoor requested the Chair to allow Leader of Opposition Rahul Gandhi who wanted to speak on other issue before the discussion. Presiding Officer Sandhya Ray said, she has not received any notice from the LoP and if he wants to speak on the Budget he can be allowed. Mr Gandhi alleged that he was not allowed to speak before the Budget discussion despite the assurance by the Speaker during the meeting with some senior Congress Members. The Chair requested Congress Members to allow discussion. Parliamentary Affairs Minister Kiren Rijiju rejected Mr Gandhi's allegation saying that the Speaker has not made such commitment. He said, the Speaker had said if there is consensus about running the House and if Mr Gandhi raises his issue then floor leaders also should be allowed to speak on the matter. The Minister said, Government is ready to reach out to the opposition and requested that opposition parties should not do anything that lowers the dignity of the House.

**(BYTE : RIJIJU)**

Despite repeated appeal by the Chair, the discussion on Union Budget could not be taken up. Amid pandemonium, the Presiding officer adjourned the House till tomorrow to meet at 11 AM.

When the House reassembled after the first adjournment at 12 noon, the concerned Ministers laid the paper of their Ministries. After that the presiding officer took up General Discussion on Union Budget -2026-27 but the opposition members continued with their protest disrupting the proceeding of the House. The Chair said, he has received the name of Congress MP Shashi Tharoor to speak on Union Budget but the Congress members said that the Leader of opposition wants to speak something. He said, he will allow Mr. Gandhi to speak, if he will speak on the Union budget. As the pandemonium continued, the Chair adjourned the House till 2:00 PM. However, the discussion on Union Budget could not begin due to noisy scene. Union Finance Minister Minister Nirmala Sitharaman had presented the Union Budget on 1st of this month.

Earlier, when the Lok Sabha assembled for the day, Lok Sabha Speaker Om Birla congratulated the Indian Under-19 Cricket team for winning the Under-19 World Cup 2026. After that, Mr Birla tried to take up Question Hour but the opposition members trooped into the well and started sloganeering. Mr Birla appealed to them to allow the House to function. He urged members to maintain dignity and decorum of the House

and other members should be allowed to speak during Question Hour. The opposition members continued with their protest leading to the adjournment of the House till 12 noon.

**(Byte - Om Birla)**

**<><>ANUPAM/ANAND/DIPENDRA/1537**